క్లుప్తంగా

‘డిజిటల్’గా బిల్లులు చెల్లించాలి


మాట్లాడుతున్న అనురాధ

మధిర: డిజిటల్ పేమెంట్స్ సౌకర్యాలతో విద్యుత్ బిల్లులు చెల్లించాలని మధిర ఏడీఈ ఎం.అనురాధ తెలిపారు. స్థానిక ఏడీఈ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... వినియోగదారులు సమయం వృథా కాకుండా సర్వీస్ నంబర్ కలిగిన అకౌంట్‌కి జమ అయ్యేవిధంగా సులభతరమైన పద్ధతిలో పూర్తి పారదర్శకతతో జమ అవుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్


నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మానుకోట ప్రసాద్ నియమితులయ్యారు. అలాగే, యువజన విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కందుకూరు మారేశ్వరరావుకు మంగళవారం స్థానిక కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో దుస్సా వెంకటేశ్వర్లు, మల్లేలి శ్రీనివాస్, మాధవ, గుడిదల రామకృష్ణ, తిన్నవల్లి రంగారావు, చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, వీరివాడ నాగభూషణం పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా బాషా



పెనుబల్లి: కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడిగా షేక్ భాషా నియమితులయ్యారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్ హుసేన్ మంగళవారం పెనుబల్లిలో జరిగిన కార్యక్రమంలో భాషాకు నియమక పత్రం అందజేసి, రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ముదిగొండ: మండలంలోని ధనియాలగూడెం, యడవల్లి, మాధాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ అశోక్ మంగళవారం పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో వసతులను పరిశీలించి పలు సూచనలు చేశారు.

దివ్యాంగుల అవసరాలు తీర్చడంలో ముందంజ


వీల్‌చైర్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: దివ్యాంగుల అవసరాలు తీర్చడంలో లయన్స్‌క్లబ్ ముందుంటుందని ఎల్లవేళలా వారికి సహాయ సహకారాలు అందిస్తామని లయన్స్‌క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ -2 నంబూరి మధు, గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం చింతోజు రాకేష్, మౌనికల కుమార్తె ఏతిక్ష పుట్టిన రోజును పురస్కరించుకుని వైరాకు చెందిన దివ్యాంగురాలు దోనోజు కనకమ్మకు వీల్‌చైర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనగొండ ఉపేందర్‌రావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, సీత, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, డాక్టర్ కోటయ్య, రాయపూడి వెంకటేష్, శ్రీధర్, సుధీర్, నీలిమ, నాదవ్ చారి తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు వితరణ



రికార్డులతో విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రాక్టికల్ రికార్డులను స్థానిక సుదర్శన్ ఫౌండేషన్ నిర్వాహకులు జగదీష్ వితరణ చేశారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులకు ప్రాక్టికల్ రికార్డులను దాత సుదర్శన్ అందజేశారు. ప్రిన్సిపాల్ ఎన్.రమణారెడ్డి, పలువురు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇది కోతుల అడ్డా..



ప్రజలపై మూకుమ్మడిగా దాడి చేస్తున్న వానరాలు

- గాయాల పాలవుతున్న జనం
- నివారణ చర్యలపై పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


ముదిగొండ ప్రధాన రహదారిపై కోతుల మంద(ఇన్‌సెట్) కోతుల దాడిలో గాయపడిన వ్యక్తి

ముదిగొండ: ముదిగొండ మండలంలో ఎక్కడ చూసినా కోతుల బీభత్సం సృష్టిస్తున్నాయి. దీంతో రోడ్డుపై ఒంటరిగా వెళ్లాలన్నా, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికే కోతుల దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు.

పదుల సంఖ్యలో...

మండలంలోని 25 గ్రామ పంచాయతీలు, దాదాపు 60 వేల మంది జనాభా ఉన్నారు. వల్లభి, ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కోతులు, కుక్కలు దాడి చేసి గాయాలపాలైన వారు నెలకు పదుల సంఖ్యకు దాటుతోందని చెబుతున్నారు. వీధుల్లో చిన్నారులు, వృద్ధులు, మహిళలపై మూకుమ్మడిగా దాడి చేసిపోతున్నాయి. వీటి దాడిలో గాయాలు పాలై చికిత్స పొందినవారు, పొందుతున్నవారు చాలా మంది ఉన్నారు. పంచాయతీ పాలకులు, అధికారులకు మొరపెట్టుకున్నా పెడచెవిన పెడుతున్నారనే విమర్శలొస్తున్నాయి. మరోపక్క పొలాల్లో పంటలను నాశనం చేస్తున్నాయి. ఇంటి తలుపులు తీసి ఉంటే అంతే సంగతి మరి, వాటిని చూసి ఎదురిస్తే ఎదురుదాడికి దిగుతున్నాయి. ఇటు ఇళ్ల వద్ద, పొలాల వద్ద కోతులు, కుక్కల భయం ప్రజలను వెంటాడుతున్నాయి. రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లాలంటే కుక్కలు వెంబడిస్తున్నాయని వాపోతున్నారు. వల్లబిలో కుక్కల బెడదతో పాటు కోతులు విపరీతంగా ఉండడంతో నిత్యం ఆస్పత్రుల చుట్టూ చికిత్స కోసం తిరుగుతున్నారు. ఇటీవల కమలాపురంలో ఓ చిన్నారిపై కుక్కలు దాడి చేశాయి. వల్లబిలో వృద్ధులను, చిన్నారులను వదలని వైనం, ముదిగొండలో ఐకేపీ కార్యాలయం ఎదుట బస్సు దిగుతున్న వ్యక్తిని కోతులు దాడి చేయడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ముదిగొండలో పోలింగ్ బూతులను పరిశీలించడానికి వచ్చిన కలెక్టర్ గౌతమ్ దృష్టికి ముదిగొండ ప్రజలకు తీసుకెళ్లగా అక్కడే ఉన్న మండల అధికారులకు వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ముదిగొండ, వల్లబి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు 80నుంచి 90 కేసుల వరకు నమోదవుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ఇంట్లో ఉంటే కోతి కరిచింది..



ఒంటిరిగా ఉన్న దానిపై కోతులు మీద పడి కరిచాయి. కాలుకు గాయాలు కావడంతో రోజు ఆస్పత్రికి పోయి సూదులు వేయించుకుంటున్నా, విడతల వారిగా సూదులు వేయించుకోవడం అయిపోయింది. ముదిగొండలో కోతులు ఎక్కువగా ఉన్నాయి. కుక్కలు కూడా తిరుగుతున్నాయి. వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు.

– రావుట్ల సావిత్రి, ముదిగొండ

కలెక్టర్‌కు విన్నవించాం



ఇళ్ల దగ్గర, పొలాల్లో విపరీతంగా కోతులు సంచరిస్తున్నాయి. మీదపడి రక్కుతున్నాయి. పొలాల్లో ఎండాకని కాపలా ఉండలేకపోతున్నాం. ప్రతీ బజారులో, చెట్లపై, ఇళ్ల వద్ద బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎవరూ పట్టించుకోకపోతే, ముదిగొండకు వచ్చిన కలెక్టర్‌కు విన్నవించాం. సమస్య పరిష్కరించాలని అధికారులకు పిలిచి చెప్పారు.

– పుచ్చకాయల రామయ్య, ముదిగొండ

ప్రమాదాలు జరగకుండా చర్యలు


బంకర్‌ను పరిశీలిస్తున్న షాలేంరాజు

సత్తుపల్లిరూరల్: సింగరేణిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి కొత్తగూడెం జీఎం ఎం.షాలేంరాజు ఆదేశించారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలోని వ్యూపాయింట్‌లను మేనేజర్ పి.నర్సింహారావు, ఏరియా ఇంజనీర్ వివి దుర్గాప్రసాద్‌లతో కలిసి మంగళవారం జేవీఆర్ ఓసీ-1, 2, సుఫీ వ్యూపాయింట్‌లను సందర్శించి తగు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం జేవీఆర్ ఓసీ సీహెచ్‌పీ బంకర్లను సందర్శించి బంకర్ చుట్టు పక్కల డస్ట్, బొగ్గు లేకుండా చూడాలని, అదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు రవాణా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ సోమశేఖర్, ఇంజనీర్లు రాకేష్, ముక్కు మోహన్, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఆందోళన


ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

పెనుబల్లి: మండల పరిధిలోని టేకులపల్లిలో వారం రోజులుగా తమ ప్రాంతానికి తాగునీరు సరఫరా కావడం లేదంటూ గ్రామస్తులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. గ్రామంలోని అంతర్గత రహదారిపై ఖాళీ బిందెల ప్రదర్శిస్తు నిరసన వ్యక్తం చేశారు.

సీఎం సభాస్థలి పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ, నాయకులు

కల్లూరు: నవంబర్ 1న కల్లూరులో జరుగనున్న సీఎం బహిరంగ సభా స్థలాన్ని మంగళవారం పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. తిరువూరు క్రాస్ రోడ్డులో మారుతినగర్‌లో 50 ఎకరాల విస్తీర్ణంలో సభాస్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్, ఎంపీపీ బీరవల్లి రఘు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, రాచమళ్ల నాగేశ్వరరావు, ఆజ్మీరా జమలయ్య, ఎం. పిచ్చిరెడ్డి, మంచాల కృష్ణ, మోహనరావు ఉన్నారు.

ఆర్థికసాయం


నగదు అందజేస్తున్న సాహెబ్

కారేపల్లి: రోడ్డు ప్రమాదానికి గురై అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మండలంలోని గాదెపాడు గ్రామానికి చెందిన భూక్యా సంతూ, మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తన కుమారుడు హర్షిత్‌లకు ఖమ్మం నగరానికి చెందిన ఫార్మా కంపెనీ డివిజన్ మేనేజర్ షేక్ ఉద్దండు సాహెబ్ మంగళవారం రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. నర్సయ్య, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

మధిర అభివృద్ధి ఘనత భట్టిదే..


మాట్లాడుతున్న మల్లు నందిని

మధిరరూరల్: కోట్లాది రూపాయలతో మధిరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్కకే దక్కుతుందని అమ్మ ఫౌండేషన్ చైర్మన్, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు గ్రామంలో కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పేదలకు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, దారా బాలరాజు, కోట వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

22న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

కల్లూరు: కల్లూరు మినీ స్టేడియంలో ఈ నెల 22న మండల పరిధిలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్టు మినీ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీరరాఘవయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర మండలాల్లో చదువుకునే విద్యార్థులూ ఈ పోటీలకు అర్హులని, ఆసక్తి ఉన్న వారు 22న ఉదయం 6 గంటలకల్లా రిపోర్ట్ చేయాలని సూచించారు.

వాడవాడలా బతుకమ్మ సంబురాలు

వాడవాడలా బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాలుగో రోజు నానెబియ్యం బతుకమ్మను పూజించారు. నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం నైవేద్యంగా సమర్పించారు. మహిళల రంగురంగు పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో మహిళలు సందడి చేశారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: గుడిపాడురోడ్డులో బతుకమ్మలతో మహిళలు, యువతులు


పెనుబల్లి: తూర్పు బజర్‌లో..


మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాలలో..

బీఆర్ఎస్ గెలుపు ఖాయం..


మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

వైరా: వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యమని ఎంపీ నామా నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం వైరాలో వైరా, కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాణోత్ మదన్‌లాల్ ను భారీ మెజార్టీతో గెలపించడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల కోర్ కమిటీలో ప్రతిరోజూ మండలంలో పర్యటించి ప్రతీ గ్రామంలో కేసీఆర్ సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా..


మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజ్

మధిర : నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మధిర స్విమ్మర్స్‌ను మంగళవారం ట్యాంక్‌బండ్ వద్ద కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మధిర రూపురేఖలను మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి, పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయం


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఏన్కూరు: పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖమ్మంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏన్కూరు మాజీ ఎంపీపీ భూక్య సక్రునాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, చింతనబోయిన సీతారాములు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు దేశిని గణేష్, ధరావత్ నరేష్, బూరుగడ్డ రామారావు,సాయికుమార్, కాకాటి యోహన్, అడపా అవినాష్, తదితరులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి పొంగులేటి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ సూతగాని జైపాల్, నాయకులు రాలు బాణోతు విజయభాయి, గిద్దగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, కరణం ప్రసాదు, ఇండ్ల కృష్ణయ్య, శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరు: అనారోగ్యానికి గురైన ఏన్కూరు ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం గార్లఒడ్డు ఆమె నివాసంలో పరామర్శించి ఆమె ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నాయకులు మువ్వా విజయ్‌బాబు, బొర్రా రాజశేఖర్, బాణోతు విజయ భాయి, ముక్తి వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ముదిగొండ: వల్లభిలో ఈనెల 22న బహుజన బతుకమ్మ ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు సభ కన్వీనర్ బిచ్చాల అన్వేష్ తెలిపారు. ముదిగొండలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ ముగింపు సభ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సభకు ముఖ్య అతిథిగా ప్రజాగాయకురాలు, బహుజన బతుకమ్మ వ్యవస్థాపకురాలు విమలక్క హాజరవుతారని అన్నారు. నాయకులు బిచ్చాల భిక్షం, మెట్టెల సతీష్, దేవపొంగు వెంకటేశ్వర్లు, చిలకల రామకృష్ణ, బిచ్చాల లక్ష్మణ్, రేఖ వీరబాబు, లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి


అయ్యప్ప భక్తులతో కొండూరి సుధాకర్

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో మంగళవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులు ఇరుముడితో శబరి తరిలారు. కాంగ్రెస్ నాయకులు కొండూరి సుధాకర్ అన్నదానాన్ని ప్రారంభించారు. గోపిశెట్టి వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, శ్రీనివాసరావు, యాకూబ్ పాషా, సూదా శ్రీను, గోవిందు నరసింహారావు, సురేష్, వంశీ, సురేంద్ర, హరీష్, బాబు, ఉదయ్, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదానం వంటి కార్యక్రమాలు చేపట్టారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: అన్నపూర్ణా దేవికి పూజలు..


బోనకల్: గాయత్రీదేవి అవతారంలో అమ్మవారు


తల్లాడ: గాయత్రీదేవి అవతారంలో కోటమైసమ్మ తల్లి


చింతకాని: మత్కేపల్లి గ్రామంలో శ్రీ అన్నపూర్ణా దేవిగా..


మధిర: శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవీ అలంకరణలో..


కొణిజర్ల: గాయత్రీ దేవి అలంకారంలో..


ఎర్రుపాలెం: పెగళ్లపాడులో భక్తులకు అన్నదానం..


పెనుబల్లి: కనకదుర్గమ్మకు పూజలు చేస్తున్న భక్తులు